# ప్రొ. జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం

## వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్

## రాష్ట్ర రైతాంగానికి వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు

తేది: 10.07.2019 (బుధవారం ఉదయం) వరకు

<u>బులెటిన్ నెం . XXX /54/2019</u> <u>తేది: 05.07.2019</u>

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 28-37 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 21-27 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 29-39 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 23-29 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు**

- కంది పంటను ప్రత్తి మరియు మొక్కజొన్న పంటలలో అంతర పంటగా విత్తుకోవాలి.
- మొక్కజొన్న, సోయాచిక్కుడు మొదలగు పంటలను బోదెలు మరియు సాళ్ళ పద్ధతిలో విత్తుకోవాలి.
- రైతులు తెలంగాణ సోన (RNR 15048) వరి విత్తనాన్ని జులై 10వ తేది నుండి నారుమడి పోసుకోవాలి.
- తేలిక పాటి నేలల్లో ప్రత్తి మరియు సోయాచిక్కుడును వర్షాధార పంటలుగా సాగు చేయరాదు.
- దక్షిణ తెలంగాణ జిల్లాల్లో మొక్కజొన్న పంటను తేలిక పాటి నేలల్లో వర్షాధార పంటగా సాగు చేయరాదు.
- మధ్యకాలిక వరి రకాలను కిలో విత్తనానికి 1 గ్రా. కార్బండజిం లేదా 2.5 గ్రా. మాంకోజెబ్ మందును కలిపి విత్తన శుద్ధి చేసుకొని నారుమళ్ళు పోసుకోవలెను.
- సోయాచిక్కుడు పంటలలో కిలో విత్తనానికి 2.5 గ్రా. కార్బండజిమ్ మరియు 30గ్రా. కార్బోసల్ఫాన్ మందును కలిపి విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి.

**కూరగాయలు**

- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులు గమనించినట్లైతే, నివారణకు 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- నీటి వసతి గల ప్రాంతాలలో బెండ, చిక్కుడు మరియు తీగజాతి కూరగాయలను విత్తుకోవాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి) & అధిపతి

---

ప్రకటన ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్ ఫోన్. నెం 040-24016901

**PROFESSORJAYASHANKARTELANGANASTATEAGRICULTURALUNIVERSITY**

**Agro Climate Research Centre (ACRC),**
**Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.**
**WEATHER BASED AGRO ADVISORIES FOR THE PERIOD ENDING 10.07.2019 (Till Wednesday morning)**

**BulletinNo.XXX/54/2019** **Dt:05.07.2019**

During last three days light to moderate rains occurred at many places over different parts of the State. The maximum and minimum temperatures ranged between 28-37$^0$C and 21-27$^0$C respectively. As per the forecast received from Meteorological Centre, Hyderabad, light to moderate rains may occur at many places over different parts of the State during next five days. The maximum and minimum temperatures are likely to range between 29-39$^0$C and 23-29$^0$C respectively.

**WEATHER BASED AGRO-ADVISORIES**

- Sow the Redgram as intercrop in Cotton or Maize.
- Sow the crops like Maize, Soybean etc., in ridge and furrow method.
- Take-up sowing of the paddy nurseries of Telangana Sona (RNR 15048) rice from 10$^{th}$ July.
- Do not sow Cotton and Soybean in light soils under rainfed conditions.
- Don't sow the Maize crop in light soils under rainfed conditions in South Telangana Districts.
- Take up rice nurseries of medium duration varieties duly treating with Carbendazim @ 1 g or Mancozeb @ 2.5 g per kg of seed.
- Sow the Soybean after seed treatment with Carbendazim @ 2.5 g and Carbosulfan @ 30 g per kg of seed.

**Vegetables**

- If incidence of sucking pests is noticed. To control, spray Dimethoate @ 2 ml or Acephate @ 1.5 g per litre of water.
- Take-up direct sowing of Gourds, Beans and Bhendi wherever irrigation facility is available.

**Principal Scientist (Agro) & Head**
**Agro Climate Research Centre (ACRC), PJTSAU,**
**Rajendranagar, Hyd-30.**